ఆంధ్రజ్యోతి **
ANDHRAJYOTHY

సూర్యాపేట
3
బుధవారం 4 డిసెంబరు 2024

**హెల్ప్‌లైన్ నంబర్లు**

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980


| | |
|---|---|
| నల్లగొండ | :18004251442 |
| యాదాద్రి | :1800 425 7106 |
| సూర్యాపేట | :1800 425 1972 |

**చికెన్ ధరలు**

గుడ్డు డజన్ ధర : 65

| జిల్లా | లైవ్ | డ్రెస్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| యాదాద్రి | రూ.127 | 208 | 238 |
| సూర్యాపేట | రూ.125 | 190 | 210 |
| నల్లగొండ | రూ.130 | 190 | 220 |

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 । కనిష్ఠం 19.4



నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన నేపథ్యంలో నామినేటెడ్ పదవులను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తారనే ఆశాభావం నాయకుల్లో ఉంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయాల్లో టిక్కెట్లకు పోటీపడి నాడు అధిష్ఠానం హామీ మేరకు ఉపసంహరించుకున్న నేతలు, వారికిచ్చిన హామీని నెరవేర్చుతారనే నమ్మకంతో ఉన్నారు. ఎమ్మెల్సీ, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్లు, కీలకమైన కార్పొరేషన్లలో డైరెక్టర్ పదవులతో పాటు, వైటీడీఏ చైర్మన్, గ్రంథాలయసంస్థ చైర్మన్, సూర్యాపేట, మిర్యాలగూడ వంటి కీలకమైన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల కోసం ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించారు. దీంతో ఎవరికి పదవీయోగం కలుగుతుందనేది ఆసక్తిగా మారింది.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ)

# నామినేటెడ్ కోసం ఎదురుచూపు

- తొలిదశలో కొందరికే దక్కిన పదవులు
- ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావడంతో నేతలపై పెరిగిన ఒత్తిడి
- ఆశావహుల ముమ్మర ప్రయత్నాలు
- కొందరికి కీలకపదవులు ఖాయమయ్యాయనే సంకేతాలు

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లోక్‌సభ ఎన్నికలకు ముందు తొలిదశలో రాష్ట్రస్థాయి కార్పొరేషన్లకు పాలకమండళ్లను నియమించింది. ఉమ్మడి జిల్లా నుంచి టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా పటేల్ రమేష్‌రెడ్డి (సూర్యాపేట), మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా బండ్రు శోభారాణి (ఆలేరు), రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా ముత్తినేని వీరయ్య (హుజూర్‌నగర్)ను నియమించింది. ఆ తరువాత రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడిగా సూర్యాపేట డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ నియమితులయ్యారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య చైర్మన్‌గా నియమితులయ్యారు.

**ఎమ్మెల్సీ పదవి ఆశిస్తున్న అద్దంకి**



పీసీసీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న తుంగతుర్తి నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీచేసి ఓటమిపాలైన అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని ఎన్నికల సమయంలో అధిష్ఠానం హామీ ఇచ్చింది. అయితే ఆయనకు ఇప్పటివరకు పదవీయోగం దక్కలేదు. గవర్నర్ కోటాలో ఇటీవల నియమితులైన ఎమ్మెల్సీల నియామకాల్లో అద్దంకి పేరు ప్రధానంగా వినిపించినా, ఆయనకు అవకాశం దక్కలేదు. త్వరలో ఖాళీ అయ్యే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవుల్లో అద్దంకికి చాన్స్ ఉంటుందనే చర్చ సాగుతోంది. ఆయనతో పాటు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగాని నాగన్న కూడా ఎమ్మెల్సీ పదవి రేసులో ఉన్నారు. యాదాద్రి దేవస్థానానికి పాలకమండలిని నియమిస్తే మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు చైర్మన్ పదవిని ఆశిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది.

**రాష్ట్ర స్థాయి పదవులకు కీలకనేతల ఎదురుచూపు**

జిల్లాలో గత పదేళ్లుగా అధికారంలో లేకపోయినా పార్టీని నమ్ముకొని ఉండడంతో పాటు, ఎమ్మెల్యే టిక్కెట్ల సమయంలో అధిష్ఠానం నచ్చచెబితే మాట విన్న నాయకులు, అదేవిధంగా అభ్యర్థుల విజయం కోసం శ్రమించిన నాయకులు ఇప్పుడు వారికి తగిన స్థాయిలో ప్రాధాన్యం కలిగిన పోస్టులు కావాలని నేతలపై ఒత్తిడి తెస్తున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో టిక్కెట్లు ఆశించి భంగపడ్డ దైద రవీందర్, కొండేటి మల్లయ్య, అన్నెపర్తి జ్ఞానసుందర్ ఈ ఆశావహుల్లో ఉన్నారు. వీరు నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే టిక్కెట్లు ఆశించి భంగపడ్డారు. వీరితో

- మిగతా 4వ పేజీలో

**ముందువరుసలో శంకర్‌నాయక్, గుమ్ముల**

డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్‌కు సైతం ఈసారి కీలకమైన రాష్ట్ర స్థాయి పదవి దక్కుతుందని పార్టీ వర్గాల్లో చర్చసాగుతోంది. ఈయన రెండు పర్యాయాలు ఎంపీపీగా, జడ్పీటీసీగా పనిచేయడంతో పాటు ఎన్ఎస్‌యూఐ నుంచి కాంగ్రెస్ కార్యకర్తగా ఎదిగి పార్టీ జిల్లా అధ్యక్షుడయ్యారు. జిల్లాలోని అందరు నాయకులతో సమన్వయం చేసుకునే సామర్థ్యం కలిగి ఉండడం, గిరిజనవర్గాల నేత కావడం శంకర్‌నాయక్‌కు కలిసొస్తుందని భావిస్తున్నారు. మరో కీలకనేత, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డికి త్వరలోనే రాష్ట్ర స్థాయి పదవి వస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లోక్‌సభ ఎన్నికల సమయంలో స్వయంగా కార్యకర్తల సమావేశంలో ప్రకటించడంతో పదవి ఖాయంగా తెలుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అత్యంత సన్నిహితుడిగానే కాకుండా ఎన్ఎస్‌యూఐ నుంచి పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చిన మోహన్‌రెడ్డి ఒక పర్యాయం జడ్పీటీసీ సభ్యుడిగానూ పనిచేశారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, నల్లగొండ నియోజకవర్గంలో పార్టీకి అన్నీ తానై నడిపి క్యాడర్ చెదరకుండా కాపాడారనే పేరు మోహన్‌రెడ్డికి కలిసొచ్చే అంశంగా చెబుతున్నారు.

## 7న నల్లగొండ జిల్లాలో సీఎం
# రేవంత్ పర్యటన

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

నల్లగొండ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం ఈ నెల 7న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. అందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 7న బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. అనంతరం నల్లగొండలో మెడికల్ కళాశాల నూతన భవనాలను, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ప్రారంభిస్తారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో తొలి యూనిట్‌లో విద్యుదుత్పత్తిని ప్రారంభించనున్నారు. చివరగా నల్లగొండ ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ సభకు జిల్లాకు చెందిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు పలు శాఖలకు చెందిన మంత్రులు హాజరుకానున్నారు.

సీఎం పర్యటన నేపథ్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. సీఎం కార్యక్రమాలకు పలువురు అధికారులను ఇన్‌చార్జీలుగా నియమించి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా బహిరంగ సభ వద్ద చేయాల్సిన ఏర్పాట్లను ఆమె సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు, పలు సూచనలు చేస్తారని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఆర్వో అమరేందర్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డితోపాటు నల్లగొండ మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సీఎం పర్యటనపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి

## ఇథనాల్ కంపెనీ నిర్మాణం నిలిపివేయాలి

**సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి శివకుమార్**





ఇథనాల్ కంపెనీ ఎదుట ధర్నా చేస్తున్న మాస్‌లైన్ నాయకులు

మోతె, డిసెంబరు3(ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి ప్రమాదకరంగా మారుతున్న ఇథనాల్(ఎస్ఎంకే)కంపెనీ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రావిపహాడ్‌లో ఎస్ఎంకే కంపెనీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇథనాల్ కంపెనీ నిర్మాణాలను నిలిపివేయాలని మాస్‌లైన్ ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి కంపెనీ ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో ఇథనాల్ కంపెనీల ఏర్పాటుతో ప్రజలు అనారోగ్యం బారినపడే ప్రమాదాలు ఉన్నాయన్నారు. రావిపహాడ్‌లో నిర్మిస్తున్న కంపెనీ చుట్టూ నాలుగు గ్రామాలు ఉన్నప్పటికీ ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా కొందరి స్వార్థంతో అనుమతులు పొందామని చెబుతూ కంపెనీ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. ఈ కంపెనీ ఏర్పాటుతో వ్యవసాయ భూములు బీడుభూములుగా మారి కాలుష్యంతో ప్రజలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. నిర్మాణాలు నిలిపివేయకుంటే రావిపహాడ్, సర్వారం, అప్పన్నగూడెం, శెట్టిగూడెం గ్రామాల ప్రజలతో కలిసి జిల్లాకేంద్రంలో ఆందోళన చేపడుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు కారింగుల వెంకన్న, కొత్తపల్లి రేణుక, ఎర్రఅఖిల్, పేర్లనాగయ్య, చెరుకు ఎల్లయ్య, హరిబాబు, సయ్యద్, గణేష్, మల్సూర్, చంద్రకళ, రేణుక పాల్గొన్నారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుండాలి

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

సూర్యాపేట(కలెక్టరేట్), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుండి భవిష్యత్‌కు పునాది వేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఇతరులపై ఆధారపడకుండా స్వతహాగా జీవించేందుకు నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకోసం చర్యలు చేపట్టినపుడు దివ్యాంగులు ఆ పరీక్షలకు సిద్ధమయి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. దివ్యాంగులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు ప్రభుత్వం నెలకు రూ.4016 పింఛన్, ట్రైసైకిళ్లు, బ్యాటరీతో నడిచే సైకిళ్లు అందజేస్తోందన్నారు. సదరం సర్టిఫికెట్లు త్వరగా జారీ చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.అర్హులైన దివ్యాంగులకు రుణాలు అందిస్తామనిస్వయ ఉపాధి కల్పించేందుకు సంఘం ఏర్పాటు చేసుకుంటే డీఆర్‌డీఏ ద్వారా రుణాలు ఇప్పిస్తామన్నారు. దివ్యాంగుల సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. దీంతోపాటు ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన దివ్యాంగ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి నర్సింహారావు, డీటీడీవో శంకర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెప్మా పీడీ రేణుక తదితరులు పాల్గొన్నారు.





ప్రజాపాలన విజయోత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

**కళారూపాల ద్వారా అవగాహన అభినందనీయం**

సూర్యాపేట(కలెక్టరేట్), డిసెంబరు 3,(ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలను కళారూపాల ద్వారా వివరించడం అభినందనీయమని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రచారం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ జాతీయ గీతం ఎంతో ఆకట్టుకుందని కొనియాడారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన వివిధ నృత్యాలను తిలకించారు. ముఖ్యంగా ఆలేఖ్య బృందం, అంతడుపుల నాగరాజు కళాబృందాలు చేసిన ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, సూర్యాపేట, నేరేడుచర్ల మునిసిపల్ చైర్మన్లు పెరుమాళ్ల అన్నపూర్ణ, ప్రకాష్‌బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, హుజూర్‌నగర్ మునిసిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, ఆర్డీవో వేణుమాధవ్, డీపీఆర్వో రమేష్‌కుమార్, డీఈవో అశోక్, డీటీడీవో శంకర్, డీఎంహెచ్‌వో డాక్టర్ కోటా చలం, డీఏఈవో మల్లేషం, డీఎస్‌వో రాజేశ్వర్, జిల్లా పశుసంవర్ధశాఖాధికారి శ్రీనివాసరావు, డీవైఎస్‌వో రామచంద్రరావు, తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, సాంస్కృతిక సారథి విభాగం కళాకారులు యుగేందర్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ప్రగతిని ప్రజలకు తెలియజేయాలి**

సూర్యాపేటటౌన్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన 2కే రన్‌ను మునిసిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణతో కలిసి జెండా ఊపి మాట్లాడారు. మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజాపాలనపై 2కే రన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యంకావాలన్నారు. అనంతరం మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సారగండ్ల శ్రీనివాస్, బూరసతీష్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, గౌసుద్దీన్, ప్రసాద్,యాదగిరి,మనోజ్,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్లను బాధ్యులను చేయడం సరికాదు


**సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు**



సూర్యాపేట మార్కెట్‌లో ధర్నా చేస్తున్న స్వీపర్లు

భానుపురి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం బస్తాలుపోతే స్వీపర్లను బాధ్యులను చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో స్వీపర్లు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కెట్‌లో సీసీకెమెరాలు పని చేయకపోవడంవల్లే ధాన్యం బస్తాలు దొంగిలించిన వ్యక్తులను పట్టుకోలేకపోయారన్నారు. ఇందుకు బాధ్యులను చేస్తూ స్వీపర్ల రోజువారి కూలీ డబ్బులను కట్ చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. కమీషన్‌దారుల, ఖరీదుదారుల గుమస్తాలకు తెలియకుండా ధాన్యం బస్తాలు ఎలా మాయమవుతాయని ప్రశ్నించారు. ధాన్యం బస్తాలు మాయం కావటంపై విచారణచేపట్టాలని, బాధ్యులపై చర్యలు సుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఉపేందర్, జ్యోతి, గురవయ్య, సుశీలమ్మ, పద్మ, జానమ్మ పాల్గొన్నారు.

## మట్టపల్లిలో భక్తవత్సలునికి గరుడోత్సవం



కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహుడి క్షేత్రంలో మంగళవారం రాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత నృసింహుడి నిత్యాకల్యాణం వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా భక్తవత్సలునికి నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. అనంతరం ఆలయ సంప్రదాయ ప్రకారం అర్చిత కైంకర్యాలు నిర్వహించారు. ఉదయం హోమాధికాలు భక్తిశ్రద్ధలతో చేశారు. తదుపరి కల్యాణమూర్తులను పరిణయ వేదికపై అధిష్ఠింపజేసి పుణ్యాహవచనం చేశారు. అనంతరం మాంగళ్యధారణ, యజ్ఞోపవీతధారణలు, గరుడోత్సవం నిర్వహించారు. అనంతరం దేవతామూర్తులను ఆలయ ప్రవేశం చేయించారు. మధ్యాహ్నం అమ్మవారికి కుంకుమార్చన, విశేషపర్వాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**శ్రీకాంతాచారికి**
## ఘన నివాళి

కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన నివాళి అర్పించారు. ఆయన చిత్ర పటానికి, విగ్రహానికి పూలమాల లు వేసి తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు.

6

## బిల్లులను వెంటనే చెల్లించాలి

**సీఐటీయూ జిల్లానేత షేక్ యాకుబ్**

గరిడేపల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆశా వర్కర్లు గతంలో చేసిన వివిధ సర్వే పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లానేత షేక్ యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నరేష్‌కు మంగళవారం వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఆశావర్కర్ల 2023లో 21సార్లు సర్వే చేశారని, ఆల్బెండజోల్ పంపిణీ కార్యక్రమం, పల్స్‌పోలి యో, టీబీ సర్వేలకు సంబంధించి బిల్లులు ఇం తవరకు ఇవ్వలేదన్నారు. పీహెచ్‌సీల్లో మీటింగ్‌కు వస్తే కనీసం టీఏ, డీఏలు కూడా చెల్లించడంలేదని, ప్రభుత్వం ఎన్నికల ముందు వారికి రూ26వేలు కనీస వేతనం ఇస్తానని హామీ ఇచ్చిందని, కానీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండాది ఉమ, లక్ష్మి, కోటేశ్వరమ్మ, అంజమ్మ, ధనలక్ష్మి, జయమ్మ, సుధా, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట క్షేత్రపాలకుడికి**
## నాగవల్లి దళార్చన

- నృసింహుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు
- 76 రోజుల హుండీ ఆదాయం రూ.5.35 కోట్లు
- బంగారం 215గ్రాములు , వెండి 7.700 కిలోలు
- 1,272 అమెరికా డాలర్లు, 300 ఓమన్ బైస

5



**రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల**
## మంజూరులో జాప్యం

- జిల్లాలో 13,107 దరఖాస్తులు పెండింగ్
- సాగు పనుల నేపథ్యంలో రైతుల ఇక్కట్లు

6

# తీరనున్న ఇసుక కష్టాలు

● సూర్యాపేట జిల్లాలో అమల్లోకి మన ఇసుక వాహనం ● ఇసుక అక్రమ రవాణాకు చెక్



సూర్యాపేట జిల్లాలో నూతన ఇసుక పాలసీ విధానం అమల్లోకి వచ్చింది. కోరుకున్న చోటుకు ఇసుకను రవాణా చేసేందుకు మన ఇసుక - వాహనం పేరుతో నూతన విధానాన్ని తీసుకువచ్చారు. ఈ విధానంతో గృహ నిర్మాణ యజమానుల ఇబ్బందులు తీరనున్నాయి. ఏ అధికారిని కానీ, ట్రాక్టర్ల యజమానులను కాని సంప్రదించకుండానే ఇసుకను ఇంటి వద్దకే తెప్పించుకోవచ్చు. దూరం, ప్రాంతం ఆధారంగా ఇసుక ధర ప్రభుత్వమే నిర్ణయిస్తుండగా, ట్రాక్టర్ యజమానులు ఇసుకను తప్పు మార్గం పట్టించకుండా జీపీఎస్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇసుక లభించే(రీచ్‌లు) ప్రాంతాల ఆధారంగా చుట్టుపక్కల మండలాలకు ఇసుకను పంపిణీ చేయనున్నారు.

(ఆంధ్రజ్యోతి-తిరుమలగిరి)

● రీచ్ నుంచి దూరం-ధర

| | |
|---|---|
| 1 నుంచి 10 వరకు | రూ.2,319 |
| 11 నుంచి 15 వరకు | రూ.2,444 |
| 16 నుంచి 20 వరకు | రూ.2,819 |
| 21 నుంచి 25 వరకు | రూ.3,194 |

(దూరం కిలోమీటర్లలో)

గృహనిర్మాణాలకు సులభంగా ఇసుక లభించేలా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మన ఇసుక - వాహనం పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారు. ఈ విధానం అమలుతో తిరుమలగిరి మండలం, మునిసిపాలిటీ పరిధిలో ఇళ్ల నిర్మించుకునే వారికి ఇసుక కష్టాలు తీరనున్నాయి. ఈ పథకం అమలు తుదిరూపు దిద్దుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ విధానంలో ఆన్‌లైన్‌లో ఇసుక కోసం దరఖాస్తు చేసుకుంటే నిర్ణయించిన ధర ప్రకారం నేరుగా యజమానుల ఇంటి వద్దకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక చేరవేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే తిరుమలగిరి మండలం, మునిసిపాలిటిలో ఇసుక ట్రాక్టర్ల యజమానులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ముందుగా ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు, బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డు, ఇన్సూరెన్స్ పేపర్లు, పొల్యూషన్ పత్రాలు, సాండ్ మేనేజ్‌మెంట్ సొసైటీ, సూర్యాపేట పేరుమీద రూ.20వేల డీడీ తీసి, తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. మొదటగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాలకే సీరియల్ ప్రకారం అనుమతులు వస్తాయని అధికారులు తెలిపారు. మన ఇసుక-వాహనం విధానంతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ విధానంతో ట్రాక్టర్ యజమానులకు కూడా ఉపాధి దొరుకుతుందని భావిస్తున్నారు.

**ఇసుక రీచ్‌ల కేటాయింపు**

మన ఇసుక- వాహనం ద్వారా ఇసుక తరలింపునకు వాగు, నదీ ప్రవాహ ప్రాంతాల్లో రీచ్‌లను కేటాయించారు. తిరుమలగిరి మండలానికి నందాపురం, తాటిపాముల గ్రామాల్లోని బిక్కేరు వాగు నుంచి ఇసుకను తరలించనున్నారు. అదే విధంగా అర్వపల్లి, నాగారం మండలాలకు మూసీ వాగు నుంచి ఇసుకను తరలిస్తారు.

**సద్వినియోగం చేసుకోవాలి**



మన ఇసుక- వాహనం విధానం అమలులోకి వచ్చింది. తిరుమలగిరి పట్టణ, మండల పరిధిలోని గృహ యజమానులు ఇసుక అవసరాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- హరిప్రసాద్, తహసీల్దార్

● దరఖాస్తు ఆన్‌లైన్‌లోనే

ఇసుక తరలింపులో పారదర్శకత కోసం, ఏ అధికారి ప్రమేయం లేకుండా ఆన్‌లైన్ పద్ధతిలో ఏర్పాటుచేశారు. మీసేవ, ప్రైవేటు పోర్టల్ ద్వారా, సంబంధిత https://tgmiv.cgg.gov.in వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలి. ధర, కిలోమీటర్ల పరిధి, ఇతర విషయాలన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఇసుక అక్రమమార్గం పట్టకుండా ట్రాక్టర్లకు జీపీఎస్ అమర్చనున్నారు.

# జొన్నరొట్టెలకు జై



● జొన్నరొట్టెకు డాక్టర్ల డైట్ రైట్...
● విరివిగా తింటున్న మధుమేహ బాధితులు
● పెద్దసంఖ్యలో జొన్నరొట్టెల తయారీదార్లు



'లక్షాధికారైనా లవణమన్నమే కాని...మెండు బంగారంబు మింగబోడు....'అంటూ కవి వేమన అంటాడు. కానీ వర్తమాన పరిస్థితుల్లో అన్నం కడుపునిండా తినలేని దుస్థితికి చేరుతున్నాం. ఇందుకు వయసుతో నిమిత్తం లేకుండా మధుమేహ వ్యాధి(డయాబెటీస్) అందరినీ పట్టిపీడిస్తోంది. 30 ఏళ్ల కిందట బీసీ, మధుమేహవ్యాధి అనేది కొద్దిమందిలో కనిపించేవి. కానీ, ప్రస్తుత ఆహారపు అలవాట్లు, యాంత్రిక జీవనశైలి, పెరుగుతున్న ఒత్తిడి వెరసి మధుమేహ వ్యాధి బారిన పడటానికి కారణమవుతోందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ప్రతీ ఇంట్లో ఇప్పుడు మధుమేహవ్యాధి, బీపీతో ఇబ్బంది పడుతున్నవారు ఉన్నారు. వారందరూ తప్పని పరిస్థితుల్లో తమ ఆహార అలవాట్లను మార్చుకుంటున్నారు. ఈ క్రమంలో ఆహారంలో జొన్నరొట్టెలను తప్పక చేరుస్తున్నారు. దీంతో జొన్నరొట్టెలకు డిమాండ్ పెరిగింది. వాటిని తయారు చేసి, విక్రయించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. రెండేళ్ల కిందట కేవలం పట్టణాలకే పరిమితమైన జొన్నరొట్టెల తయారీ ప్రస్తుతం మండల కేంద్రాలకూ విస్తరించింది.

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)

మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరగడం, వారు సమతుల ఆహారం తినాలని వైద్యులు చేస్తున్న సూచనతో జొన్నరొట్టెలకు డిమాండ్ పెరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జొన్నరొట్టెల తయారీదారుల సంఖ్య భారీగా పెరిగింది. వీటి తయారీని వారు స్వయంఉపాధిగా మలుచుకున్నారు. ఇటీవల ఓ కార్మిక యూనియన్ వారు ప్రాథమికంగా చేసిన సర్వేలో ఒక్క నల్లగొండ పట్టణంలోనే 150 నుంచి 200 వరకు జొన్నరొట్టెలు తయారు చేసే వారున్నట్లు గుర్తించారు. ఒక్కో సెంటరు దగ్గర కనీసం రూ.1500ల వరకు ఆదాయం వస్తుందని అంచనా.

**ప్రతి రోజూ తింటా**



మూడేళ్ల కిందట నాకు షుగర్ వచ్చినట్లు తేలింది. దీంతో రాత్రి పూట భోజనానికి బదులు జొన్నరొట్టెలు తింటే మంచిదని వైద్యులు సలహా ఇచ్చారు. రోజూ జొన్నరొట్టెలను తింటున్నా. వీలైతే ఇంటి వద్దే చేసుకుంటా లేకుంటే బయట మార్కెట్‌లో కొనుగోలు చేసి తింటా. జొన్న రొట్టెలు తినటంతో షుగర్ కొంత నియంత్రణలో ఉన్నట్లు నాకు కూడా అనిపిస్తుంటుంది.

మేకల రాజిరెడ్డి, నార్కట్‌పల్లి,

**జొన్నరొట్టెలు మంచివే**



మధుమేహంతో బాధపడే వారికి జొన్నరొట్టెలు తినమని సూచిస్తాం. వాటిలో డయాబెటీస్‌ను నియంత్రించే పోషకాలు ఉంటాయి.పైగా అన్నంతో పోల్చితే జొన్నరొట్టెల్లో కొవ్వు శాతం తక్కువ. అయినా జొన్నరొట్టెలు కూడా మోతాదులోనే తినాలి. రోజులో ఎక్కువసార్లు ఆహారం తిన్నా పరవాలేదు కాని మితాహారం తీసుకోవాలి. షుగర్ బారిన పడకుండా ప్రతీ వ్యక్తి నడకతో పాటు వ్యాయామం చేయాలి.

డాక్టర్ ఏఎస్‌కే మనోజ్, ఎండీ, జనరల్ మెడిసిన్, కిమ్స్, నార్కట్‌పల్లి,

**జొన్నలే ఎందుకు**

మధుమేహ వ్యాధిగ్రస్తులకు వైద్యులు ఆహార జాబితాలో జొన్నరొట్టెలను సూచిస్తారు. వీటిలో అత్యధిక శాతం ప్రొటీన్లు ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. అదేవిధంగా మధుమేహవ్యాధి కారకమైన ఇన్సులిన్‌పై ప్రభావం చూపిస్తుంది. పైగా ఇందులో ఉండే బీ, సీ, ఈ విటమిన్లు శరీర ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయి.అందుకే షుగర్ పేషంట్లకు జొన్నరొట్టెలను తినేలా వైద్యులు సూచిస్తారు.

**రెండేళ్ల కిందట కన్నా ఇప్పుడు పెరిగింది**

కులవృత్తి అయిన చేనేతలో ఉపాధి తగ్గిపోవడంతో ప్రత్యామ్నాయంగా జొన్నరొట్టెల తయారీని స్వయం ఉపాధిగా చేసుకున్నాం. నార్కట్‌పల్లిలో మూడేళ్ల నుంచి వీటిని విక్రయిస్తున్నాం. కేవలం సాయంత్రం మాత్రమే వీటికి డిమాండ్ ఉంటుంది. రెండేళ్లతో పోల్చుకుంటే విక్రయాలు పెరిగాయి. ఆరోగ్యానికి మంచిది కావడంతో పాటు రుచి, శుచి, నాణ్యతగా చేసి ఇస్తుండటంతో ఎక్కువగా తింటున్నారు. వ్యాపారాన్ని పెంచాలంటే ఆర్థిక స్థోమత లేదు. ప్రభుత్వం ముద్ర పథకం కింద రూ.50,000 రుణసదుపాయం కల్పించాలి.

లక్ష్మీప్రసన్న, జొన్నరొట్టెల తయారీదారు, నార్కట్‌పల్లి

● ముద్ర రుణాలిప్పించాలి



జొన్నరొట్టెల తయారీని స్వయం ఉపాధిగా చేసుకుని జీవిస్తున్న వారందరూ దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నవారే. గతంలో కేవలం లంబాడి, గిరిజనవర్గాల వారు మాత్రమే ఈ జొన్నరొట్టెలను తయారు చేసేవారు. ఇపుడు ఆర్థికంగా చితికిపోయిన వారు ఈ తయారీని స్వయంఉపాధిగా మలుచుకుంటున్నారు. కొందరైతే మడిగెలను అద్దెకు తీసుకుని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం వీరికి ముద్ర పథకం కింద రూ.50,000 ఉచిత రుణ సదుపాయాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

లక్ష్మీనారాయణ, సీఐటీయూ జిల్లా నాయకుడు

● జొన్న పదార్థాలతో ఇతర ప్రయోజనాలు

జొన్నల్లో ప్రొటీన్, విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ ఎక్కువ మోతాదులో ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపర్చడంతో పాటు బరువు తగ్గేందుకు, హృదయ రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడుతుంది. అదేవిధంగా అలర్జీ బాధితులకు ఉపశమనం కలిగించే ఆహారం కూడా. బీపీ, ఆస్తమా బాధితులకు సహజ ఆహారంగా జొన్నలను తినవచ్చు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు పార్థసారధి ఎంపిక

ఆలేరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి హాకీ పోటీలకు యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు ఉన్నత పాఠశాల విద్యార్థి శనిగరం పార్థసారధి ఎంపికయ్యారు. జనవరి 1 నుంచి 7 వరకు మధ్యప్రదేశ్ జరిగే 68వ అండర్-14 అఖిలభారత పాఠశాలల సమాఖ్య క్రీడాపోటీల్లో పార్థసారధి పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంజుల, ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా పార్థసారధిని మంగళవారం పాఠశాలలో అధ్యాపక బృందం సన్మానించింది. విద్యార్థితో పాటు పీడీ పూల నాగయ్యను అభినందించారు.



విద్యార్థి పార్థసారధిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

# తరుగు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

మునుగోడు రూరల్/చింతపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తరుగు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. పత్తిలో తేమ నాణ్యత సాకుతో తరుగు పెడుతున్నారని ఆరోపిస్తూ మంగళవారం నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కొంపల్లి, చింతపల్లిలో రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మిల్లులను లీజుకు తీసుకున్న యాజమాన్యం సీసీఐ అధికారులు, దళారులతో కుమ్మక్కై కొంపల్లి గ్రామ పత్తి రైతులు పత్తి తీసుకువస్తే తేమ నాణ్యత పేరుతో ట్రాక్టర్‌కు రెండు నుంచి మూడు క్వింటాళ్లు కోత పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న మునుగోడు ఏడీఏ వేణుగోపాల్, ఎస్‌ఐ రవికుమార్, ఏఈవో పద్మజా రైతు లతో మాట్లాడి కోత పెట్టకుండా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ధర్నాలో కొంపల్లి మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్, మక్కెన అప్పారావు, పీఏసీఎస్ డైరెక్టర్ మదరగోని యాదయ్య, యాదయ్య, బోయపర్తి ప్రసాద్, జీడిమడ్ల రమేష్ పాల్గొన్నారు. తేమ సాకుతో సీసీఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ చింతపల్లి మండల కేంద్రంలోని సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై 50 మంది రైతులు ఆందోళనకు దిగారు. ప్రధాన రహదారిపై పత్తి లోడ్ ట్రాక్టర్లను అడ్డుగా పెట్టటంతో అరగంటసేపు కిలోమీటరు మేర వాహనాల రాకపోకలు నిలిచాయి. తేమ సాకుతో కొనుగోలు చేయకపోవడం సరికాదని, ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఎకరాకు 2 నుంచి 3 క్వింటాళ్ల మేర పత్తి దిగుబడి నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడివచ్చి రైతులకు నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు.





కొంపల్లి సీసీఐ కొనుగోలు కేంద్రం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు, చింతపల్లిలో ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు

## బీబీనగర్ ఎయిమ్స్‌లో ఎండోస్కోపీ సేవలు

● గైనకాలజీ విభాగంలో తొలి శస్త్రచికిత్స విజయవంతం ● ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా



ఎయిమ్స్ గైనకాలజీ విభాగంలో తొలి ఎండోస్కోపీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందం

బీబీనగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్‌లోని గైనకాలజీ విభాగంలో ఎండోస్కోపీ శస్త్రచికిత్స సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ విభాగంలో నిర్వహించిన తొలి ఎండోస్కోపీ శస్త్ర చికిత్స విజయవంతమైందని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థ(ఎయిమ్స్)లోని ప్రసూతి, గైనకాలజీ విభాగంలో మొట్టమొదటి ఎండోస్కోపీ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా వైద్య బృందాన్ని భాటియా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి ఎండోస్కోపీ శస్త్రచికిత్సతోపాటు డయాగ్నోస్టిక్ ఇస్టరో స్కోపీ, ఎండో మెట్రియల్ బయాప్సిని విజయవంతం చేసినట్లు వివరించారు. త్వరలోనే ల్యాప్రొస్కోపిక్ శస్త్రచికిత్సను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వివిధ వైద్య పరిస్థితులను బట్టి డయాగ్నస్టిక్, ఆపరేటివ్ ఇస్టరోస్కోపిక్ శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు చెప్పారు. గైనకాలజీ, ఎండోస్కోపీ, డయాగ్నస్టిక్ చికిత్సలకోసం వీటిని ఉపయోగించనున్నట్లు తెలిపారు. ఈ చికిత్సతో బీబీనగర్ ఎయిమ్స్ గైనకాలజీ ప్రసూతి విభాగాల్లో మరో మైలురాయిని అధిగమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ రాహుల్ నారన్, సూపరింటెండెంట్ అభిషేక్ అరోరా తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ కోసం ఎదురుచూపు

(3వ పేజీ తరువాయి)

పాటు మునుగోడు నియోజకవర్గానికి చెందిన పీసీసీ అధికార ప్రతినిధి పున్నా కైలాష్‌నేత కూడా ఈసారి నామినేటెడ్ పదవి వస్తుందనే ఆశాభావంలో ఉన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఓయూ జేఏసీ నాయకుడిగా ఉన్న కైలాష్, ఆ తర్వాత పార్టీ అభ్యర్థుల విజయం కోసం అన్ని ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తూ వచ్చారు. ఆయనతో పాటు భువనగిరి నియోజకవర్గానికి చెందిన పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగెళ్లపల్లి రవికుమార్, శివరాజ్‌గౌడ్ సైతం ఈసారి కీలకమైన పదవులు వస్తాయనే ఆశాభావంతో ఉన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి తన్నీరు మల్లికార్జునరావు, సాముల శివారెడ్డి, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, దొంగర వెంకటేశ్వర్లు, చక్కెర వీరారెడ్డి కూడా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ద్వారా నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. వీరిలో ఒకరిద్దరు నేతలకు కీలకమైన పదవులు ఖాయమయ్యాయని, ప్రకటనే తరువాయిగా క్యాడర్‌లో చర్చ సాగుతోంది. కోదాడ నియోజకవర్గానికి చెందిన కీలకనేత, నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డికి కూడా రాష్ట్ర స్థాయిలో కీలక పదవి వస్తుందనే ఆశాభావం అక్కడి క్యాడర్‌లో నెలకొంది. ఆలేరు నియోజకవర్గానికి చెందిన యాదాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవ్‌రెడ్డి సైతం ఈసారి తనకు కీలకపదవి వస్తుందనే విశ్వాసంలో ఉన్నారు.

**కర్నాటికి పదవి ఖరారైందనే సంకేతాలు**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి జానారెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డికి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి దాదాపుగా ఖరారైందని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఆయనకు కార్పొరేషన్ పదవి ఇవ్వడానికి రంగం సిద్ధమైందని, అయితే ఇతర సమీకరణాల నేపథ్యంలో ప్రకటన ఆలస్యమవుతోందని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. పెద్దవూర ఎంపీపీగా, జడ్పీటీసీగా, జడ్పీ వైస్ చైర్మన్‌గానూ పనిచేశారు. 1984-87 కాలంలో ఆప్కాబ్ డైరెక్టర్‌గా, ఆ తర్వాత రెండు పర్యాయాలు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యుడిగానూ పనిచేసిన లింగారెడ్డికి నియోజకవర్గంలో జానారెడ్డి తర్వాత సీనియర్‌నేతగా గుర్తింపు ఉంది. లింగారెడ్డి తండ్రి నారాయణరెడ్డి కూడా పూర్వ పెద్దవూర సమితి అధ్యక్షుడిగా పనిచేశారని, రాజకీయ ప్రాబల్యం కలిగిన కుటుంబం కావడం, జానారెడ్డికి అత్యంత సన్నిహితువడంతో ఆయనకు పదవి ఖాయమేనని కార్యకర్తలు చెబుతున్నారు.

# రాష్ట్రంలో నయా దేశ్‌ముఖ్ పాలన

● బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

రాజాపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నయా దేశ్‌ముఖ్ పాలన సాగుతోందని, విద్యార్థుల సమస్యలను పట్టించుకునేవారే కరువయ్యారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ గురుకుల బాటకు వచ్చిన నేతలను గురుకుల పాఠశాలలోకి రాకుండా గేటుకు తాళాలు వేసి అడ్డుకోవడంతో బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు ఇబ్బందులు పెరిగాయన్నారు. గురుకుల పాఠశాలలోని సమస్యలు బయటపడతాయన్న ఉద్దేశంతోనే హాస్టల్‌లోకి రానివ్వడం లేదన్నారు. నాణ్యమైన భోజనం, వసతులు కల్పించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. హాస్టల్‌లోని సమస్యలను రాజకీయ కోణంతో చూడొద్దని, సమస్య మూలాలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్పోర్ట్స్ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, టెస్కాబ్ మాజీ వైస్‌చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, ప్రవీణ్‌రెడ్డి, రఘురాం, తిరుమలేష్, భాస్కర్ రెడ్డి, బాల లక్ష్మీ, నర్సింహులు, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.



రాజాపేటలో గురుకుల పాఠశాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లి శ్రీనివాస్‌యాదవ్

**విద్యార్థుల స్థితిగతులు తెలుసుకునేందుకే**

ఆలేరు:హాస్టల్ విద్యార్థుల స్థితిగతులను తెలుసుకునేందుకు గురుకుల బాట నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ ఫైవ్‌మన్ కమిటీ సభ్యుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆలేరులోని బాలికల గురుకుల జూనియర్ కళాశాలను కమిటీ సభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆంజనేయులుగౌడ్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ముందుగా అక్కడి సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మునిసిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు, పంతం కృష్ణ, బాలస్వామి, సంపత్, వెంకటేష్, అంజన్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

వలిగొండ, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : రైతులు ఆయిల్‌పామ్ సాగుతో అధిక దిగుబడితో పాటు లాభాలను పొందవచ్చని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ జిల్లా ఇన్‌చార్జి ఖాజా మొహినుద్దీన్ తెలిపారు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలం దుప్పెల్లి గ్రామంలో రెండేళ్లుగా ఆయిల్‌పామ్ సాగుచేస్తున్న రైతు చెరుకు కేశవగోపాల్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఏడాదిలోనే ఆయిల్‌పామ్ గెల రూ.7వేలకు పెరిగిందన్నారు. దీంతో టన్ను ధర రూ.20,413కు చేరిందన్నారు. ఏడాదిలో ఎకరానికి లక్షన్నర ఖచ్చితమైన ఆదాయం వస్తుందని, ప్రభుత్వం రూ.50వేల సబ్సిడీ రూపంలో అందిస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీవో ప్రవీణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.



ఆయిల్‌పామ్ తోటలను పరిశీలిస్తున్న ఖాజామొహినుద్దీన్

## ఆదర్శ పాఠశాల విద్యార్థినులకు అస్వస్థత

పెద్దఅడిశర్లపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం దుగ్యాల ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో మంగళవారం రాత్రి భోజనం చేసిన ఐదుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఇందు, పూజిత, మౌనిక, మల్లీశ్వరి అస్వస్థతకు గురికాగా వారిని వెంటనే స్థానికంగా ఉండే ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లారు. నలుగురు విద్యార్థినుల్లో ఇందుకు చికిత్స అందించడంతో కోలుకోగా, వసతి గృహానికి పంపించారు. పూజిత, మౌనిక, మల్లీశ్వరిని ఆటోలో దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాత్రి ఎనిమిది గంటల సమయంలో మరో విద్యార్థిని అస్వస్థతకు గురైంది. ఆమెను కూడా దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్వో శ్రీనివాస్ రావు బాలికల వసతి గృహాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. బియ్యం బాగా లేవని విద్యార్థులు హాస్టల్ ఎస్‌వో చెప్పినా పట్టించుకోకపోవడంతో నాలుగు రోజులుగా ఒక పూట తింటూ మరో పూట పస్తులు ఉంటున్నారు. మంగళవారం ఉదయం ఉప్మా తిన్న విద్యార్థులు మధ్యాహ్నం వండిన అన్నం ముద్దలు ముద్దలుగా ఉండడంతో విద్యార్థులు తినలేదు. మంగళవారం సాయంత్రం విద్యార్థులకు పండ్లు ఇచ్చారు. తిరిగి రాత్రి భోజనం చేసిన తర్వాత ఐదుగురు విద్యార్థినులకు వాంతులు, కడుపు నొప్పి, కళ్లు తిరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడ్డారు. వారు ఈ విషయాన్ని హాస్టల్‌లోని వంట సిబ్బందికి చెప్పారు. వారు స్థానిక ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించారు. వారిలో ఒక విద్యార్థిని కోలుకోవడంతో హాస్టల్‌కు పంపించారు. మిగితా నలుగురు దేవరకొండ ఆసుపత్రికి తరలించారు. హాస్టల్‌లో 100 మంది విద్యార్థులకు ప్రస్తుతం 70 మంది ఉన్నారు.



విద్యార్థినులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**విద్యార్థినుల పరిస్థితి నిలకడగా ఉంది, ఆందోళన చెందవద్దు**

దుగ్యాల ఆదర్శ బాలికల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందవద్దని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రాత్రి 10 గంటల సమయంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మంగ్తానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు.

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

దుగ్యాల ఆదర్శ పాఠశాల వసతిగృహంలో ఆహార కల్తీ ఘటన బాధాకరమని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపీతో పాటు టీఆర్ఎస్వీ నాయకులు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. డీఎస్పీ గిరిబాబు, సీఐ నర్సింహులు విద్యార్థి నేతలతో మాట్లాడి నచ్చజెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

# 'టెట్' వాయిదా వేయాలి

అధ్యాపక, ఉపాధ్యాయ ఉద్యోగాల అర్హతకు జాతీయ స్థాయిలో నెట్(యూజీసీ నేషనల్ ఎలిజిబిలిటి టెస్ట్), రాష్ట్రస్థాయిలో టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష)లను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తాయి. జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్ పరీక్ష ఉండడంతో ఏ పరీక్షకు హాజరుకావాలనే దానిపై విద్యార్థులు తర్జన, భర్జన పడుతున్నారు. మూడు నెలల క్రితం జాతీయ స్థాయిలో నిర్వహించాల్సిన నెట్ పరీక్ష ఇప్పటికే వాయిదా పడింది. ఒకసారి అవకాశం పోతే, తిరిగి సిద్ధం కావాలంటే సమయం పడుతుందని నిరుద్యోగులు పేర్కొంటున్నారు. నెట్ పరీక్ష వాయిదా వేయడం కుదరకపోవడంతో రాష్ట్రస్థాయిలో నిర్వహించే టెట్‌ను వాయిదా వేసి, జనవరి కాకుండా ఫిబ్రవరిలో పరీక్ష నిర్వహించాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

● కోదాడ, (ఆంధ్రజ్యోతి).

### టెట్ రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉంటుంది



పోటీ పరీక్షలకు పోటీతత్వం పెరిగింది. ఒకసారి అవకాశం కోల్పోతే మళ్లీ నెలల తరబడి వేచిచూడాల్సి వస్తుంది. అర్హత పరీక్షకు ఫీజుల చెల్లించడం నిరుద్యోగ యువతకు భారంగా ఉంటుంది. ఉపాధ్యాయ, అధ్యాపక కొలువులకు నిర్వహించే అర్హత పరీక్షలు నెట్, టెట్ ఒకసారి నిర్వహించడంతో విద్యార్థులు ఒకటి కోల్పోవల్సి వస్తుంది. టెట్ రాష్ట్ర పరిధిలో ఉంటుంది. ప్రభుత్వం ఆలోచన చేసి నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా టెట్‌ను జనవరిలో వాయిదా వేసి, ఆ తర్వాత తేదీలు ప్రకటిస్తే మంచిది.

-గండు వెంకటేశ్వర్లు కోదాడ, నెట్, టెట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థి

### నెట్ ఇప్పటికే వాయిదా పడింది



నెట్, సెట్ అర్హత పరీక్షకు ఆరు నెలల నుంచి సిద్ధమవుతున్నాం. రెండు పరీక్షలకు అవే తేదీలు ప్రకటించడం నిరుద్యోగులకు ఇబ్బందిగా ఉంది. ఒక పరీక్ష హాజరైతే మరో పరీక్ష వదులుకోవాలి. ఫలితంగా ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ వస్తే నష్టపోవాల్సి వస్తుంది. ఇప్పటికే నెట్ వాయిదా పడి, తిరిగి నిర్వహిస్తున్నారు. మళ్లీ నెట్‌కు పరీక్ష సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల మేలును దృష్టిలో ఉంచుకొని నెట్ పరీక్షకు హాజరయ్యేలా, టెట్‌ను వాయిదా వేయాలి.

- అరికంటి సాయిభగవత్ కోదాడ, నెట్, టెట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థి

### సమయం సరిపోదు



జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్ష నెట్. వాయిదా వేయడం కుదరదు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం టెట్‌ను వాయిదా వేస్తే సహాయం చేసినట్లే. టెట్ పరీక్షకు సైతం 45రోజుల సమయం ఉంది. ఇది విద్యార్థులు సిద్ధం కావడానికి సమయం సరిపోదు. వాయిదా వేయాలి. అంతేకాక తెలుగు రాసే విద్యార్థులకు టెట్‌లో సోషల్ ప్రశ్నలు లేకుండా చూడాలి. అప్పుడు తెలుగు విద్యార్థులకు న్యాయం జరుగుతుంది.

-అవిస అంజన్, తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్.

### రెండు పరీక్షలు ఒకేసారి సాధ్యంకాదు



నెట్ జనవరి 1నుంచి19వరకు, టెట్ జనవరి 1నుంచి20వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించేందుకు యూజీసీ, రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండు పరీక్షలు ఒకే తేదీల్లో ఉండడంతో నెట్, టెట్ అర్హత పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అయోమయంగా ఉంది. సిలబస్‌లు వేర్వేరుగా ఉంటాయి. అలాంటప్పుడు రెండు పరీక్షలకు సిద్ధం కావడం ఇబ్బందిగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం టెట్ వాయిదా వేస్తే మంచిది.

-కోట్ల జగదీష్, తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్.

## 450 కిలోల బెల్లం స్వాధీనం

హుజూర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఎక్సైజ్ అధికారులు మంగళవారం తనిఖీలు చేసి 450 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి వివరాలు వెల్లడించారు. చింతలపాలెం మండలంలోని యర్రకుంట తండాకు చెందిన పద్య నర్సింహ నందిగామ నుంచి నాగరాజు, అతని భార్య సుజాత సహాయంతో ఆటోలో 450 కిలోల బెల్లాన్ని తరలిస్తుండగా దొండపాడు వద్ద ఆకస్మికంగా తనిఖీ చేసి బెల్లం స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నందిగామ వ్యాపారి రామకృష్ణపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మఠంపల్లి మండలం కొత్తతండాకు చెందిన భూక్యా పీకా, భూక్యా చంటి, భూక్యా తేజా, భూక్యా వినోద్, బాణోత్ లచ్చిరామ్ మూడు వాహనాలపై 350 కిలోలో పటిక, 15 లీటర్ల సారా తరలిస్తుండగా వారిని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. మఠంపల్లి మండలం కొత్తతండాకు చెందిన బాణోత్ రవీందర్ మోటార్ సైకిల్‌పై ఎనిమిది లీటర్ల సారా తరలిస్తుండగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. చింతలపాలెం మండలానికి చెందిన గుర్తుతెలియని వ్యక్తి ఆరు లీటర్ల సారా తరలిస్తుండగా పట్టుకుంటుండగా, పరారయ్యాడు. వాహనాన్ని సీజ్ చేశారు. అదేవిధంగా కొత్తతండాకు చెందిన మాళోతు శ్రీను మోటార్ సైకిల్‌పై ఏడు లీటర్ల సారా తరలిస్తూ అతను పరారు కాగా అతని మోటార్ సైకిల్ సీజ్ చేసినట్లు తెలిపారు. దాడులు ఏకకాలంలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు దివ్య, జగన్మోహన్, వెన్నెల, నాగరాజు, బాలు, నవీన్, మోయిన్, నాగయ్య, కూర్మారెడ్డి, జయరాజు పాల్గొన్నారు.

## మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య



సాయికుమార్(ఫైల్)


భువనగిరి రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మనస్తాపానికి గురై ఇంట్లోనే ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సాయికుమార్(24) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ పరిధిలోని ఓ కళాశాలలో డిప్లొమా పూర్తిచేశాడు. చదువుతున్న సమయంలో ఓ అమ్మాయితో పరిచయం ఏర్పడింది. వారు గొడవ పడడంతో ఉప్పల్‌లోని మేడిపల్లి పోలీస్‌స్టేషన్ సాయికుమార్‌పై పోలీసు కేసు నమోదైంది. ఈ విషయం బంధువులకు, స్నేహితులకు తెలవడంతో గత 3నెలల నుంచి బాధపడుతూ మనస్తాపానికి గురయ్యాడు. తండ్రి శ్రీశైలం, తల్లి మంజుల అతనికి ధైర్యం చెప్పినప్పటికీ ఆ సంఘటన మనసులో పెట్టుకుని తీవ్ర మనస్తాపంతో మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన తల్లిదండ్రులు అతని 108అంబులెన్స్‌లో జిల్లాకేంద్ర ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సాయికుమార్ తండ్రి శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్ తెలిపారు.

## ఇద్దరి బైండోవర్

చౌటుప్పల్ రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన బోయ దానయ్య, కొమ్మరగోని సత్తయ్యను చౌటుప్పల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట మంగళవారం బైండోవర్ చేసినట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. దానయ్య, సత్తయ్య పంతంగిలో వేర్వేరుగా బెల్టుషాపులు నిర్వహిస్తు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు. అప్పటికే వీరిపై పలు కేసులు ఉన్నట్లు తెలిపారు.

# సాక్షీ భూతం.. శిథిలమై

● శిథిలావస్థకు చేరిన వందేళ్ల నాటి నిజాం భవనం



నార్కట్‌పల్లిలో శిథిలావస్థకు చేరిన వందేళ్ల క్రితం నిర్మించిన రహదారి బంగ్లా

నార్కట్‌పల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మం డలకేంద్రంలోని నిజాం కాలంలో నిర్మించిన(ఆర్అండ్‌బీ) ట్రావెలర్స్ రహదారి బంగ్లా భవనం శిథిలావస్థకు చేరింది. 2.30 ఎకరాలకు పైగా ఉన్న స్థలంలో ఈ భవనాన్ని 1909లో నిర్మించారు. నిజాం పాలనలో రాజ్య పర్యటనకు వెళ్లే సమ యంలో విడిది చేసేందుకు ఈ భవనాన్ని నిర్మించినట్లు చెబుతారు. స్వాతంత్ర్యం తర్వాత ఈ భవనం రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఇన్‌స్పెక్షన్ బంగ్లాగా సేవలం దించింది. నిర్వహణ భారం కావడంతో కార్యాలయాన్ని ఎత్తి వేశారు. అనం తరం ఎన్‌హెచ్ పరిధిలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ కార్యా లయంగా కొనసాగింది. అప్పటికే భవనానికి మరమ్మ తులు చేయించకపో వడంతో కూలేదశకు చేరింది. దీంతో భవనాన్ని ఖాళీ చేశారు. ఈ భవనానికి చెందిన విలువైన స్థలాన్ని కొందరు రియాల్టర్లు ఆక్రమించే ప్రయత్నం చేశారు. అప్పటి ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి చొరవ చూపి సుమా రు రూ.4లక్షల అంచనాతో ఆర్అండ్‌బీ నిధులతోనే స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయించారు.

ప్రస్తుతం భవనం పూర్తిగా శిథిలం కాగా, మిగతా స్థలంలో పల్లె ప్రకృతివనం కింద మొక్కలు నాటారు. వాకింగ్‌ట్రాక్ ఏర్పాటు చేసినా అదీ వాడకంలో లేదు. రహదారి బంగ్లా కాలక్రమంలో రచ్చబండగా మారింది. పంచాయితీలు చెప్పే పెద్దమనుషులతో భవనం స్థలం ఒక్క శుక్రవారం తప్ప ఎప్పుడూ కళకళలాడేది. కొన్నాళ్ల పాటు పశువుల సంతగా కూడా ఉపయోగించారు.

### అతిథిగృహంగా మార్చాలి



శిథిలావస్థకు చేరిన రహదారి బంగ్లాను పూర్తిగా తొలగించి, దాని స్థానంలో కొత్తగా భవనాన్ని నిర్మించి ప్రభుత్వ అతిథి గృహంగా మార్చాలి. ప్రముఖుల పర్యటనలు, రాకపోకలు పెరగనున్న నేపథ్యంలో అతిథి గృహంగా నిర్మిస్తే బాగుంటుంది. ఈ విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా తీసుకెళ్తాం.

దూదిమెట్ల సత్తయ్య, మాజీ జడ్పీటీసీ, నార్కట్‌పల్లి.

## నిజాం కాలం నాటి భవనంలో...

దేవరకొండ, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండలోని తహసీల్దార్ కార్యాలయం నిజాం కాలంలో నిర్మించిన భవనంలో కొనసాగుతోంది. వంద సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరింది. వర్షం కురిస్తే భవనంలోని గదుల్లో పెచ్చులు ఊడుతుండడంతో రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది భయపడే పరిస్థితి నెలకొంది. సంవత్సరం భవనానికి మరమ్మతులు చేయించారు. ఈ భవనం నిర్మించి వంద సంవత్సరాలకుపైగా అవుతుండడంతో తరుచూ పెచ్చులు ఊడుతున్నాయి. కార్యాలయంలోని ఫైళ్లు సైతం తడిసే పరిస్థితి నెలకొంది. డిండి రోడ్డులో ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల నూతన భవనాలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపనకే పరిమితమైంది. ఉద్యోగులతోపాటు నిత్యం వివిధ పనులపై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



శిథిలావస్థకు చేరిన నిజాం కాలంలో నిర్మించిన భవనం ( ప్రస్తుత తహసీల్దార్ కార్యాలయం)

# క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు

భువనగిరి అర్బన్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, స్వామికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి చెంత ఆంజనేయస్వామిని వేదమంత్రాలతో పంచామృతాభిషేకం నిర్వహించిన అర్చకులు సింధూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లి దళార్చనలు నిర్వహించారు. ఆంజనేయస్వామికి వడలు, బూరెలు, బెల్లం పానకం, వడపప్పు, అరటిపండ్లు నివేదించి వితరణ జరిపారు. ప్రధానాలయంలోని స్వయం భూవులను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు ముఖ మండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరు కల్యాణోత్సవ పర్వాలను పాంచ రాత్రాగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలోనూ ఆంజనేయ స్వామిని ఆరాధిస్తూ నిత్య పూజలు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్థిని సమేతా రామలింగేశ్వరస్వామికి ముఖ మండపంలోని స్ఫటిక మూర్తులకు నిత్య పూజలు, నిత్య రుద్రహవనం శైవ గామ పద్ధతిలో కొనసాగాయి. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.15,66,688 ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ఆలయంలో ఈ నెల 4న ఉదయం 10 నుంచి 11గంటలకు వరకు రాష్ట్ర సుభిక్షం ఆకాంక్షిస్తూ సుదర్శన నారసింహ హోమం నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా ఆలయంలో సంగీత సభల్లో భాగంగా నాట్య కళాభారతి కూచిపూడి నాట్యాలయం కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

**76 రోజుల హుండీ ఆదాయం రూ.5.35 కోట్లు**

| | |
|---|---|
| నగదు | రూ.5,35,41,432 |
| బంగారం | 215గ్రాములు |
| వెండి | 7.700 కిలోలు |
| అమెరికా డాలర్లు | 1,272 |
| ఆస్ట్రేలియా డాలర్లు | 205 |
| ఇంగ్లాండ్ పౌండ్లు | 135 |
| యూఏఈ దిర్హమ్స్ | 95 |
| నేపాల్ రూపీస్ | 5 |
| కెనడా డాలర్లు | 165 |
| సౌదీ అరేబియా రియల్ | 22 |
| సింగపూర్ డాలర్లు | 34 |
| కతర్ రియల్ | 18 |
| ఓమన్ బైస | 300 |
| మలేసియా రింగ్గిట్లు | 87 |
| కువైట్ దినర్ | 1 |
| న్యూజిలాండ్ డాలర్లు | 10 |



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

### యాదగిరిగుట్టలో కానుకల లెక్కింపు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఖజానాకు 76రోజుల్లో రూ.5.35కోట్ల హుండీ ఆదాయం సమకూరింది. సెప్టెంబరు 18 నుంచి ఈ నెల 2వ తేదీవరకు లక్ష్మీనృసింహుడిని దర్శించుకున్న భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను మంగళవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. విదేశీ కరెన్సీ కూడా కానుకల రూపంలో సమకూరిందని ఈవో భాస్కరరావు తెలిపారు. కొండకింద సత్యదేవుని వ్రతమండపంలో ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి పర్యవేక్షణలో కానుకల లెక్కింపు నిర్వహించారు.

# అనుమానాస్పదస్థితిలో వివాహిత మృతి



వాణి(ఫైల్)

తిప్పర్తి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదంగా మహిళ మృతిచెందింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని మామిడాల గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తె లిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కోదాటి శ్రీను అదే గ్రామానికి చెందిన వాణి(25)ను ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు సంతానం. శ్రీను వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వాణి కూలి పనులకు వెళ్తుంది. రోజు మాదిరిగానే ఇంట్లోనే నిద్రించిన ఆమె మంగళవారం ఉదయం అపస్మారక స్థితిలో పడి ఉంది. గమనించిన భర్త ఇంటి పక్కన వారికి చెప్పడంతో గుండెనొప్పి అయి ఉండవచ్చని భావించి సీపీఆర్ చేసినా ఎలాంటి స్పందన లేకపోవడంతో నకిరేకల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. అక్కడికి చేరుకున్న వాణి తల్లి సింగం నాగమణి తన కుమార్తె మృతిపై అనుమానం ఉందని అల్లుడు శ్రీను, అత్తా మామ రాములు, కన్నమ్మ, బావ, తోటికోడలు కోదాటి నాగరాజు, మౌనికలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రి తీసుకెళ్తుండగా, స్పష్టమైన నివేదిక కోసం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని భర్తనే భార్యని హత్య చేసి ఉంటాడని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# రహదారి దాటుతుండగా..



బాబునాయక్ మృతదేహం

సూర్యాపేటక్రైం, డిసెంబర్ 3(ఆంధ్రజ్యోతి): రహదారి దాటుతుండగా కారు, ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లాకేంద్రంలోని శాంతినగర్‌లో మంగళవారం రాత్రి జరిగింది. పట్టణ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట మునిసిపాలిటీ పరిధిలోని వస్రాంతండాకు చెందిన బానోతు బాబు నాయక్(50) తండా పక్కనే ఉన్న సువెన్ ఫార్మసిటీ కంపెనీలో రోజువారి కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజు మాదిరిగానే కంపెనీలో పనికి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. రాత్రి సమయంలో శాంతినగర్ స్టేజీ సమీపంలో డీఎస్పీ కార్యాలయం పక్కన పనిఉండడంతో తన బైక్‌పై ఇంటిని నుంచి బయలుదేరాడు. ఎఫ్‌సీఐ గోదాంల వద్ద జాతీయ రహదారి దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న కారు బాబునాయక్‌ను ఢీకొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. బాబునాయక్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

### ఆవిరైన సంతోషం

బాబునాయక్ కుమారుడు ఉన్నత విద్య కోసం కొన్ని నెలల క్రితం లండన్‌కు వెళ్లాడు. కుమార్తె పోలీస్ శాఖలో ఇటీవల సివిల్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించింది. ఆమెకు గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో పోస్టింగ్ ఇచ్చారు. కుమారుడు లండన్‌లో ఉన్నత చదువులు చదవడం, కుమార్తె కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తుడడంతో బాబునాయక్ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. కాని రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద మృత్యువాత పడడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

# గ్రామపంచాయతీ ట్రాక్టర్ చోరీ

వేములపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా వేములపల్లి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ (ఇంజన్ భాగం)ను గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి ఎత్తుకెళ్లారు. వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం గ్రామంలో చెత్త సేకరణ అనంతరం పంచాయతీ డ్రైవర్ రాజు సాయంత్రం ట్రాక్టర్ ట్రక్కును ఎస్సీ కాలనీలో వదిలి ఇంజన్‌ను గ్రామపంచాయతీ ఆవరణలో ఉంచి ట్రాక్టర్ తాళాలను కార్యాలయంలో ఉంచి ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం విధులకు హాజరై చెత్త సేకరించేందుకు ట్రాక్టర్‌ను తీసుకెళ్లేందుకు చూడగా ట్రాక్టర్ ఇంజన్ కనిపించలేదు. దీంతో విషయాన్ని పంచాయతీ సిబ్బంది, కార్యదర్శి శ్రవణ్‌కు తెలుపడంతో వారు గ్రామ సమీపంలో వెతికినప్పటికీ ఎక్కడా కనిపించలేదు. పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సింథటిక్ డ్రగ్స్ నిందితుల బెయిల్ పిటీషన్ తిరస్కరణ

● కస్టడీ పిటీషన్ వేసిన పోలీసులు ● విచారణలో మరిన్ని వివరాలు వెలుగుచూసే అవకాశం ● 120కిలోల సింథటిక్ డ్రగ్స్‌ను తరలిస్తూ పట్టుబడిన నిందితులు

భువనగిరి టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలో సంచలనం సృష్టించిన సింథటిక్ డ్రగ్స్ తయారీ కేసులో నిందితుల బెయిల్ పిటీషన్‌ను భువనగిరి కోర్టు రెండు రోజుల క్రితం తిరస్కరించింది. ఈ ఘటనలో నవంబరు 25వ తేదీన 12 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎనిమిది మందిని అరెస్ట్ చేయగా మరో నలుగురు పరారీలో ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం రామాజీపేటలో మూతపడిన శ్రీ యాదాద్రి లైఫ్ సైన్సెస్ కెమికల్ ఫ్యాక్టరీలో రహస్యంగా తయారు చేసిన రూ.24 కోట్ల విలువైన 120 కిలోల సింథటిక్ డ్రగ్స్‌ను ముంబైకి సరఫరా చేస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు టీజీఏఎన్‌బీ, రాచకొండ కమిషనరేట్ యాదాద్రి జోన్ పోలీసులు సంయుక్తంగా గత నెల 25వ తేదీన బీబీనగర్ టోల్‌గేట్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. మూడు నెలలుగా మూతపడి ఉన్న పరిశ్రమలో జనరేటర్‌ను ఏర్పాటు చేసుకుని డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు, పట్టుబడక ముందు కూడా పలుమార్లు ఇతర ప్రాంతాలకు డ్రగ్స్ సరఫరా చేసినట్లు భావిస్తున్నట్లు కేసు ఇన్వెస్టిగేషన్ అధికారి, బీబీనగర్ సీఐ ఎం.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సింథటిక్ డ్రగ్స్ తయారీ కేసులో నిందితుల బెయిల్ పిటీషన్‌ను భువనగిరి కోర్టు రెండు రోజుల క్రితం తిరస్కరించగా, కస్టడీ పిటీషన్ వేసినట్లు తెలిపారు.

రిమాండ్‌లో ఉన్న పరిశ్రమ ఎండీ, మరో కీలక నిందితుడితో పాటు డ్రైవర్, అక్కడ పనిచేసేవారిని కస్టడీకి తీసుకొని దర్యాప్తు చేస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయని భావిస్తున్నారు. పరిశ్రమలో తయారైన డ్రగ్స్‌ను కారులో ముంబైకి తరలించేలా రూపొందించుకున్న ప్రణాళికలో మొదటి దఫా పరిశ్రమ నుంచి యాదాద్రి జిల్లా సరిహద్దు వరకు తరలించేందుకు డ్రైవర్‌తో రూ.5లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ కేసులో జైలులో ఉన్న డ్రైవర్‌ను విచారిస్తే డ్రగ్స్ రాకెట్ మిస్టరీని చేదించవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

### సాగర్ సమాచారం

| | |
|---|---|
| పూర్తిస్థాయి నీటి మట్టం | 590.00 అడుగులు |
| టీఎంసీలు | 312.0450 |
| ప్రస్తుత నీటి మట్టం | 587.10 |
| టీఎంసీలు | 305.5646 |
| ఎడమకాల్వకు నీటి విడుదల | 4881 |
| కుడికాల్వకు | 8717 |
| విద్యుత్ కేంద్రం ద్వారా | 16,727 |
| ఎస్ఎల్‌బీసీ ద్వారా | 1800 క్యూసెక్కులు |
| వరద కాల్వ ద్వారా | నిల్ |
| ఇన్‌ఫ్లో | 35,315 |
| అవుట్‌ఫ్లో | 31,125క్యూసెక్కులు |
| ఎన్ని గేట్ల ద్వారా | నిల్ |

### పులిచింతల ప్రాజెక్టు

| | |
|---|---|
| పూర్తిస్థాయి నీటి నిల్వ | 45.77 టీఎంసీలు |
| ప్రస్తుత నీటి నిల్వ | 40.00 టీఎంసీలు |
| పులిచింతలకు నీటి రాక | 500 క్యూసెక్కులు |
| అవుట్‌ఫ్లో | 2000 క్యూసెక్కులు |
| ఎన్ని గేట్ల ద్వారా | నిల్ |

### మూసీ నీటిమట్టం

| | |
|---|---|
| పూర్తిస్థాయి నీటి మట్టం | 645 అడుగులు |
| టీఎంసీలు | 4.46 |
| ప్రస్తుత నీటి మట్టం | 644.68 అడుగులు |
| టీఎంసీలు | 4.38 |
| ఎన్ని గేట్ల ద్వారా | నిల్ |
| ఇన్‌ఫ్లో | 153.93 క్యూసెక్కులు |
| అవుట్‌ఫ్లో | 215.84 క్యూసెక్కులు |

## కాల్వలో పడి..

చివ్వెంల, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): కాల్వలో పడి వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలోని ఖాసింపేట గ్రామంలో మంగళవారం జరిగింది. ఎస్ఐ. మహేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం... నల్లగొండ జిల్లాకేంద్రానికి చెందిన వంగాల గోపాల్(45) ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రోజుమాదిరిగానే ఖాసింపేట గ్రామం వద్ద ఉన్న పెట్రోల్‌బంక్‌లో వాహనాన్ని నిలిపి తోటి డ్రైవర్‌తో కలిసి నిద్రించాడు. మంగళవారం వేకువజామున స్వామినారాయణస్కూల్ ప్రాంతంలో ఉన్న కాల్వ వద్దకు బహిర్భుమికి వెళ్లిన గోపాల్ అదుపుతప్పి కాల్వలో పడి మృతిచెందాడు. తోటి డ్రైవర్ గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. గోపాల్ కుమారుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నేరేడుచర్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ పరిధిలోని రామాపురంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. రామాపురంలోని వీరమళ్ల శ్రీనివాస్ ఇంట్లో 12 బస్తాల్లో ఆరు క్వింటాళ్ల బియ్యం నిల్వచేశాడని మంగళవారం సమాచారం అందడంతో దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి బియ్యం సీజ్ చేసినట్లు తెలిపారు.

## ఇసుక టిప్పర్ సీజ్

మేళ్లచెర్వు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నుంచి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న టిప్పర్‌ను పోలీసులు మంగళవారం సీజ్ చేశారు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేట వైపు నుంచి చింతలపాలెం మండల కేంద్రానికి ఏపీ 39యూకే 2830 నెంబరు గల టిప్పర్‌లో ఇసుక అక్రమంగా రవాణా అవుతుందనే సమాచారంతో చింతలపాలెం గ్రామ సమీపంలో టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బాలిక అదృశ్యం

చౌటుప్పల్ రూరల్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని మణికంఠ కాలనీకి చెందిన బాలిక(17) సోమవారం అదృశ్యమైంది. సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 2వ తేదీన తల్లితో కలిసి షాపింగ్‌కు వెళ్లిన బాలిక కన్పించకుండా పోయింది. తల్లి మాధవి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. చౌటుప్పల్‌కు చెందిన చింతకింది మణికంఠ అనే యువకుడు తన కూతురిని అపహరించినట్లు అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## బైక్ చోరీ కేసులో నిందితుడికి జైలుశిక్ష

చౌటుప్పల్ రూరల్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): బైక్ చోరీ కేసులో చౌటుప్పల్ మెజిస్ట్రేట్ నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పారు. మెదక్ జిల్లా షామీర్‌పేట మండలం లచ్చిరెడ్డిగూడేనికి చెందిన వరము ఆనంద్‌రెడ్డి బైక్ చోరీలకు పాల్పడుతున్నాడు. ఆరు నెలల క్రితం చౌటుప్పల్‌లో బైక్ దొంగిలించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు ఆనంద్‌రెడ్డిని నిందితుడిగా గుర్తించారు. సాక్ష్యాధారాలు కోర్టులో హాజరు పరిచి దోషిగా తేలడంతో సాక్ష్యాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ జైలు శిక్ష, రూ.100 జరిమానా విధించారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి

త్రిపురారం నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం రాగడప గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం ఉదయం పొట్టిపాక సైదయ్య గేదె వ్యవసాయ పొలంలో మేత మేయడానికి వెళ్లింది. విద్యుత్ స్తంభం నుంచి వ్యవసాయ మోటార్‌కు విద్యుత్ సరఫరా అయ్యే సర్వీస్ వైర్ తగిలింది. విద్యుదాఘాతానికి గురై గేదె అక్కడికక్కడే మృతిచెందింది.

## ప్రజల సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు

హుజూర్‌నగర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మునిసిపల్ ఛైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ ఛైర్మన్ సంపత్‌రెడ్డి అన్నారు.ప్రజాపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం పట్టణంలో 2-కే రన్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అనేక ప్రగతి పనులు చేపట్టినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.100కోట్ల పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, సతీష్, విజయ, వెంకటేశ్వర్లు, ధనమ్మ, జెయిలు, జక్కుల వీరయ్య, రాజానాయక్, వీరారెడ్డి, అశోక్, రంగారావు, కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వార్థరహిత జీవనమే దైవ సన్నిధికి మార్గం



పునీత శౌరి దేవాలయ వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న ఫాదర్ మార్టిన్

మఠంపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): స్వార్థరహిత జీవనమే దైవ సన్నిధికి మార్గమని విచారణ గురువు ఫాదర్ మార్టిన్ పసల అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోన శౌరినగర్‌లో పునీత శౌరి దేవాలయ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ మార్టిన్ మాట్లాడుతూ మానవులు పాపభీతి, ఆధ్యాత్మిక చింతనతో ఉండాలన్నారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై బాల ఏసు ప్రతిమను ఉంచి, భక్తి గీతాలు పాడుతూ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు కె.చెన్నయ్య, అల్లం బాల్‌రెడ్డి, తుమ్మ అన్నారెడ్డి, రాజురెడ్డి, అరుణ్, సాగర్, స్టీఫెన్, తుమ్మ జోసెఫ్‌రెడ్డి పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం

సూర్యాపేట టౌన్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): పేదల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమని ఆ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి నాతాల రాంరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ సభ్యత్వంతో ప్రమాదబీమా రూ.5లక్షల వరకు ఉందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గాజుల వెంకన్న, దరావత్ వెంకన్ననాయక్, గోవిందాచారి, నాగయ్య, లింగయ్య శ్రీను పాల్గొన్నారు.

## పండ్ల వ్యాపారులు ఐక్యంగా ఉండాలి

కోదాడ టౌన్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పండ్ల వ్యాపారులు అందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు షేక్ బషీర్ అన్నారు. మంగళవారం కోదాడ లోని పండ్ల వ్యాపారుల సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ షమీవుల్లాతో కలిసి సంఘ నిధి నుంచి 10మంది సభ్యులకు వడ్డీ లేని రుణాలు అందజేసి మాట్లాడారు. రుణ సౌకర్యాన్ని పండ్ల వ్యాపారులు సద్వినియోగం చేసుకుని, సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాల న్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి, సుభాని పాల్గొన్నారు.

## సత్యనారాయణ మృతి బాలలకు తీరని లోటు

తిరుమలగిరి రూరల్ డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, బాలల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిన ఓరుగంటి సత్యనారాయణ ఇటీవల మృతి చెందడం బాలల హక్కుల పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటని బాలల హక్కుల పరిరక్షణ వేదిక తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పేర్ల నాగయ్య, లక్ష్మయ్యలు అన్నారు. మంగళవారం మండలంలోని వెలిశాల గ్రామంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సురేందర్, యాదగిరి పాల్గొన్నారు.

## రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి

మఠంపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పోడు భూములు సాగు చేస్తున్న రైతులందరికీ ప్రభుత్వం హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యపాండునాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడార ఆనాడు దొరలు, జమిందార్లు భూములను ఆక్రమించుకుంటే నేడు పాలకులు అదే తరహాలో పోడు భూములను కాజేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతుబాలు నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావునాయక్, సీఐటియూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, శంభయ్య, లక్ష్మి, శ్రీను భద్రు పాల్గొన్నారు.

## సమస్యలు పట్టించుకోని విద్యాధికారులు

కోదాడ టౌన్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) కళాశాలల యాజమాన్యాల ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యాయత్నాలు చేస్తున్నా విద్యాధికారులు పట్టించుకోవడం లేదని పీడీఎస్‌యూ నాయకుడు ఎం.చందర్‌రావు అన్నారు. మంగళవారం కోదాడలోని లాల్‌బంగ్లాలో నిర్వహించిన పీడీఎస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని ఓ నర్సింగ్‌లో కళాశాలలో విద్యార్థులను కాలేజీ యాజమాన్యం మానసిక ఇబ్బందులకు గురిచేస్తుందని, ఆ కళాశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాఖీ, ఉదయ్, చరణ్, పాల్గొన్నారు.

## 'ఏం సాధించిందని విజయోత్సవ సభలు'

నేరేడుచర్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఏ సాధించిందని విజయోత్సవ సభలు నిర్వహిస్తోందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురుకుల బాట జిల్లా ఇన్‌చార్జి సిగ వెంకటేష్‌గౌడ్ అన్నారు. 'గురుకుల బాట' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీఎస్టీ, బీసీ గురుకుల వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించిందన్నారు. నేడు విద్యార్థులకు పురుగుల అన్నం నీళ్ల చారు పెడుతున్నారని, అవి తిన్న విద్యార్థులె అస్వస్థతకు గురవుతున్నార న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖా మంత్రిని నియమించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ నాయకులు రామకృష్ణ, సందీప్, శ్రీనివాస్‌కుమార్, అప్పిరెడ్డి, సురేష్‌బాబు, శ్రీధర్, సైదులు, సాయి, జయబాబు, నవీన్, నాగరాజు, రాజేష్, సుందరయ్య, పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరులో జాప్యం

● జిల్లాలో 13,107దరఖాస్తుల పెండింగ్ ● లోవోల్టేజీతో సాగు నీటి కోసం ఇబ్బంది పడుతున్న రైతులు

భానుపురి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సీజన్ ప్రారంభానికి ట్రాన్స్‌ఫార్మర్ అందుతుందని ఆశపడిన రైతులకు నిరాశే మిగులుతోంది. ఒకే ట్రాన్స్‌ఫార్మర్‌పై రైతుల మోటార్లు ఉన్నందున ఓవర్ లోడు పడుతోంది. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల కోసం డీడీలు తీసి దరఖాస్తు చేసినా, మంజూరులో జాప్యం జరుగుతోందని రైతులు తెలిపారు. లైన్‌మన్ల, రాజకీయ నేతల ద్వారా పైరవీలు చేస్తేనే త్వరగా మంజూరవుతోందని రైతులు చెబుతున్నారు. దీనికి తోడు ఓఆర్సీ (అవుట్ రైట్ కాంట్రిబ్యూషన్) అంటే ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ సరిపోక అదనపు ఖర్చులను రైతులు భరించాల్సి వస్తోంది. 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుకు నాలుగు డీడీలు రైతులు తీయాల్సి వస్తోంది. ఒక్కో (రైతు) డీడీకి రూ.70వేలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. అంటే నాలుగు డీడీలకు 2.80 లక్షలు వస్తోంది. 11కేవీ లైన్ లేకపోయినా, ఎల్టీ లైన్ కోసం, కూలీల ఖర్చులు, ఇంకా అదనంగా కావల్సిన వస్తువులకు రైతులే భరించాల్సి వస్తోంది. దీంతో రైతులు డీడీలు కాకుండా అదనంగా దూరాన్ని బట్టి రూ.10వేల నుంచి రూ.15వేలు అదనంగా చెల్లించాల్సి వస్తోంది.

### అదనంగా వసూలు

వారం రోజుల క్రితం సూర్యాపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన నలుగురు రైతులు ఓఆర్సీ కింద ఒక్కో రైతు రూ.5800 చొప్పున మొత్తం రూ.23,200డీడీ చెల్లించాలి. అయితే ఒక్కో రైతు నుంచి రూ.7వేల చొప్పున మొత్తం రూ.28వేలను లైన్‌మన్ తీసుకున్నారు. రూ.4,800 అదనంగా రైతుల నుంచి లైన్‌మన్ వసూలు చేశాడు. ఈ తర్వాత ఆ లైన్‌మన్ వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారు. అయితే ఈ ఉదంతంపై రైతులు ఏఈ అనిల్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు.

### పనుల్లో తీవ్ర జాప్యం

ఒకే కాంట్రాక్టర్ ఉన్న చోట దిమ్మెల నిర్మాణం, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, లైన్ల ఏర్పాటు విషయంలో తీవ్రంగా జాప్యం జరుగుతోంది. నాగారం సబ్ స్టేషన్‌లో అర్వపల్లి, తిర్మలగిరి, నాగారం సెక్షన్లు ఉన్నాయి. ఇక్కడ కాంట్రాక్టర్లు తక్కువగా ఉన్నందున రైతులే దిమ్మెలను నిర్మించుకుని సిద్ధంగా ఉన్నారు. కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలపై రైతులు ఆధారపడుతున్నారు. ఎక్కువ మంది కాంట్రాక్టర్లు ఉన్నచోట ట్రాన్స్‌ఫార్మర్లు ఇప్పించడానికి లైన్‌మన్ల ద్వారా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నందున కొంతవరకు రైతులు ఉపశమనం పొందుతున్నారు. సూర్యాపేట పట్టణంలో రెండు గజాల దూరం విద్యుత్ స్తంభాన్ని జరపడానికి రూ.25వేలు ఎస్టిమేషన్ వేశారు. కాంట్రాక్టర్లకు మేలు చేయడానికే విద్యుత్ అధికారులు ఎస్టిమేషన్ ఎక్కువగా వేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఈదురుగాలులకు తన వ్యవసాయ భూమిలో విద్యుత్ స్తంభాలు ఒరిగాయని, ఈ విషయాన్ని లైన్‌మెన్‌కు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని సూర్యాపేట మండలానికి చెందిన ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టిమేషన్ వేస్తేనే పనులు ముందుకు వెళతాయని లైన్‌మన్లు, కాంట్రాక్టర్లు చెబుతున్నారు.

**సీరియల్ వారీగా ఇస్తున్నాం**



రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కోసం దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. 2023నుంచి నవంబరు 2024 వరకు 13,107 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆరు వేల వరకు ఎస్టిమేషన్లు వేశాం. ఏడు వేల దరఖాస్తులకు ఎస్టిమేషన్లు వేయలేదు.

●ఫ్రాంక్లిన్, ఎస్ఈ, విద్యుత్ సర్కిల్, సూర్యాపేట

### ఆరు వేల దరఖాస్తులు వివిధ దశల్లోనే..

ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు కోసం జిల్లాలో 13,107 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. హుజూర్‌నగర్ డివిజన్‌లో 8364 దరఖాస్తులు, సూర్యాపేట డివిజన్‌లో 4700 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. 13,107లో ఏడు వేల దరఖాస్తులకు ఇంకా ఎస్టిమేషన్ కాలేదని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. మిగతా ఆరు వేల దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నాయని టెక్నికల్ అధికారులు తెలిపారు. ఓఆర్సీ చెల్లించిన దరఖాస్తులు 737ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.



పెన్‌పహాడ్ మండలంలో ట్రాన్స్‌ఫార్మర్

# శ్రీకాంతాచారి ప్రాణత్యాగం మరువలేనిది



సూర్యాపేటలో శ్రీకాంతాచారి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

సూర్యాపేట(కలెక్టరేట్), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి ప్రాణత్యాగం మరువలేనిదని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు తౌడోజు సలేంద్రాచారి అన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అమరవాది శ్రవణ్, లింగాచారి, వీరాచారి, వెంకటాచారి, కిరణ్, జానకిరాములు, కూరెళ్ల మనోహర్, పరమేష్ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట విశ్వబ్రాహ్మణ సంఘం, కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించి శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు తౌడోజు సలేంద్రాచారి, పట్టణ అధ్యక్షుడు అమరావతి శ్రవణ్, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు భైరోజు లింగాచారి పాల్గొన్నారు.

●కోదాడ టౌన్ (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు శ్రీకాంతాచారి చేసిన ప్రాణత్యాగం గుండెల్లో చిరస్థాయిగా ఉంటుందని బీఆర్ఎస్ నాయకుడు పైడిమర్రి సత్తిబాబు, పట్టణ అధ్యక్షుడు షేక్ నయీం అన్నారు. కోదాడ పట్టణంలో ప్రధాన రహదారి పై ఉన్న శ్రీకాంతాచారి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, సుందర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

● కోదాడలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ బ్రహ్మం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఎర్నేని బాబు, పారా సీతయ్య, రాయపూడి వెంకటనారాయణ, రేపూరి వెంకటాచారి, పాలూరి సత్యనారాయణపాల్గొన్నారు.

● మద్దిరాల (ఆంధ్రజ్యోతి): మద్దిరాల మండలంలోని గోరెంట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పోలోజు సైదులుచారి, తాడోజు వెంకటాచారి, తాడోజు విక్రమాచారి, తాడోజు బీష్మాచారి, పోతుగంటి వెంకటాచారి పాల్గొన్నారు.

మఠంపల్లి(ఆంధ్రజ్యోతి): విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో మఠంపల్లి ప్రధాన రహదారి కూడలిలో ఉన్న కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు జనార్ధనచారి, ఉపాధ్యక్షులు వంశీకృష్ణ, కోశాధికారి మధుచారి పాల్గొన్నారు.

● తుంగతుర్తి (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్, వెంకటేష్ వెంకన్న, నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

● నేరేడుచర్ల, (ఆంధ్రజ్యోతి): పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, దొండపాటి అప్పిరెడ్డి, నాగండ్ల శ్రీధర్, చెన్నబోయిన సైదులు, తాళ్లూరి సాయి పాల్గొన్నారు.

# భవిత సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్! కోదాడలోని మండల వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన భవిత సెంటర్‌ను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సలీంషరీఫ్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి దివ్యాంగ విద్యార్థి మహేష్‌కు వినికిడి యంత్రాన్ని అమర్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం డి.మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

● దివ్యాంగులపై వివక్ష చూపొద్దని మోతె ఎంఈవో గోపాల్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.

● మద్దిరాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటనారాయణగౌడ్ పాల్గొన్నారు.

● చిలుకూరులో దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఈవో గురవయ్య బహుమతులు అందజేశారు. గరిడేపల్లిలో దివ్యాంగుడు గుర్రం సురేష్‌రెడ్డిని ఎంఈవో పానుగోతు చత్రునాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీ జి.అవంతి, నరేష్‌రెడ్డి, మణి, రామకృష్ణ, పాల్గొన్నారు.

●హుజూర్‌నగర్‌లో దివ్యాంగ విద్యార్థులకు ఎంఈవో సైదానాయక్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. మునగాలలో దివ్యాంగ విద్యార్థులకు ఎంఈవో పిడతల వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో హెచ్ఎం ఆర్.అరుణ్ కుమార్, ఐఈఆర్పీలు పాల్గొన్నారు.

●నూతన్‌కల్‌లో దివ్యాంగులకు ఎంఈవో రాములునాయక్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విద్యాసాగర్, డాక్టర్ కృష్ణ పాల్గొన్నారు.

● కోదాడ మండలం అశోక్‌నగర్‌లోని శనగల రాధాకృష్ణ మానసిక దివ్యాంగుల అనాథాశ్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శనగల జగన్మోహన్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

నాగారంలో విద్యార్థులకు బహుమతులను ఎంపీడీవో కె.మారయ్య అందజేశారు.



కోదాడలో విద్యార్థికి వినికిడి యంత్రాన్ని అమర్చుతున్న ఎంఈవో సలీంషరీఫ్

● పెన్‌పహాడ్ మండలంలోని అనాజిపురం ఆదర్శ పాఠశాల ఇన్‌చార్జి కోడి లింగయ్య ఆధ్వర్యంలో దివ్యాంగులను సన్మానించారు. కార్యక్రమంలో దివ్యాంగులు లక్కపాక రాములు, శ్రీనివాస్, దేవమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● ఆత్మకూర్(ఎస్)లో దివ్యాంగులకు ఎంఈవో దారాసింగ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● అర్వపల్లిలో నిర్వహించిన ర్యాలీలో ఎంఈవో బాలునాయక్, ఉపాధ్యాయుడు రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు. తుంగతుర్తిలో దివ్యాంగు విద్యార్థులకు ఎంఈవో బోయిని లింగయ్య బహుమతులు అందజేశారు.. తిరుమలగిరిలో నిర్వ హించిన కార్యక్రమంలో ఎంఈవో శాంతయ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు. మేళ్లచెర్వులో దివ్యాంగ విద్యార్థులకు ఎంఈవో కె.వెంకటరెడ్డి బహుమతులు అందశారు. చింతలపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ అంతిరెడ్డి, ఇంద్రారెడ్డి, దివ్యాంగులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

నేరేడుచర్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మునిసిపాలిటీ పరిధిలోని 22 మహిళా సంఘాలకు మంజూరైన రూ.2.60 కోట్ల విలువైన చెక్కులను మునిసిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి అందజేశారు. అనంతరం బెస్ట్ శానిటేషన్ సిబ్బందిగా ఎంపికైన ఇంజమూరి ఎల్లమ్మను సన్మానించారు. అనంతరం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొణతం చినవెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, కొదమగుండ్ల సరిత, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎం జిల్లా కమిటీ ఎన్నిక

పెన్‌పహాడ్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన దనియాకుల శ్రీకాంత్‌వర్మ, వీరబోయిన రవియాదవ్‌ను ఎన్నుకున్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఎం జిల్లా కమిటీ మహాసభల్లో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకు

## ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్



సూర్యాపేటఅర్బన్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన బొమ్మగాని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఫ్రీజర్ బాక్స్ అందజేత

కోదాడ రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాపుగల్లు గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్‌ను అదే గ్రామానికి చెందిన బాడిష యలమంద, సాయమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు ఎంపీడీవో రామచంద్రరావు ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద నరసింహారావు, చిన్న నరసింహారావు, వెంకన్న, లక్ష్మీనరసింహ, ఆదిలక్ష్మి, ఎంపీవో పాండురంగన్న, కార్యదర్శి వెంకటనారాయణ, పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట అర్బన్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని జిల్లా కోశాధికారి కార్యాలయంలో ఎస్టీవోగా విధులు నిర్వహిస్తు జీతాల మంజూరులో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీవీరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## సంక్షిప్త సమాచారం...

**ధర్నాను విజయవంతం చేయాలి.. సూర్యాపేట అర్బన్:** సూర్యాపేట ఆర్టీసీ డిపో ఎదుట బుధవారం జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ పట్టణ కార్యదర్శి షేక్ గులాం హుస్సేన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని లెనిన్‌గర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగుల వీరబాబు, ఉపేందర్, వెంకన్న, ఎల్లమ్మ, పద్మ పాల్గొన్నారు.

**బాలమల్లేష్ మృతి బాధాకరం.. సూర్యాపేట అర్బన్:** ఇటీవల గుండె పోటుతో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ మృతి చెందడం బాధాకరమని ఆ పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో బాలమల్లేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కె. శ్రీనివాస్,దూళిపాళదనుంజయనాయుడు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

**బూరుగడ్డ దేవాలయంలో పూజలు.. హుజూర్‌నగర్ రూరల్:** బూరుగడ్డ గ్రామంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో మంగళవారం క్షేత్ర పాలకుడు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో లక్ష్మణ్‌రావు, గురవయ్య పాల్గొన్నారు.

**అంజిరెడ్డి మృతదేహానికి నివాళులు.. హుజూర్‌నగర్ రూరల్:** మండలంలోని వేపలసింగారానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సారెడ్డి అంజిరెడ్డి మృతదేహానికి మంగళవారం పలు పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా అంజిరెడ్డి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీపీ గూడెపు శ్రీను, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, రౌతు వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**హామీలను అమలు చేయాలి.. మఠంపల్లి:** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలుచేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి వీరస్వామి అన్నారు. మఠంపల్లి మండల సమగ్రశిక్ష ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాబు, నాగలక్ష్మి, ఎంఎస్ కో ఆర్డినేటర్ బాలునాయక్ పాల్గొన్నారు.

**హుండీ ఆదాయం రూ.96.285.. మునగాల రూరల్:** మండలంలోని లోని బరాఖత్‌గూడెం గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ఏడు నెలల హుండీ ఆదాయాన్ని మిర్యాలగూడ డివిజన్ దేవాదాయ శాఖ అధికారి ఏడుకొండలు పర్యవేక్షణలో లెక్కించినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. హుండీ ఆదాయం రూ.96,285 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ ఈవో చలపతి, ఆలయ అర్చకుడు కందాల శ్రీనివాసచార్యులు, సామేలు పాల్గొన్నారు.

**నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి.. మునగాల రూరల్:** మండలంలోని పలు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకుడు యల్లయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని సూచించారు. రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.రాజు, డీలర్లు ప్రసాద్, శంకర్, విజయ్ పాల్గొన్నారు.

**రైతులు అప్రమత్తంగా ఉండాలి.. మద్దిరాల:** ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో మండలంలో చిరుజల్లులు పడే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యంపై పట్టాలు కప్పుకుని అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. మంగళవారం మద్దిరాల మండల కేంద్రంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు వహిద్దీన్, నిర్వాహకులు రాధిక, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

**ఆలయంలో అన్నదానం.. కోదాడ రూరల్:** మండలంలోని దోరకుంట గ్రామంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న శ్రీగురుదత్త ధర్మశాస్త్ర అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు నరేందర్, నయనతారల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలతో కలిసి ఆలయ కమిటీ అధ్యక్షుడు పత్తిపాక కృష్ణగురుస్వామి ప్రారంభించారు.

**మృతుని కుటుంబానికి ఆర్థికసాయం.. తిరుమలగిరి:** తిరుమలగిరి మునిసిపాలిటీ కేంద్రానికి చెందిన కూరెళ్ల రాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. రాజు కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సంకెపల్లి సుధీర్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం ప్రకటించగా, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి రాజు కుటుంబాన్ని పరామర్శించి, నగదు అందచేశారు. ఆయన వెంట ఖలీం, సోమరాజు, నరేష్, శ్యాం, సోమేశ్వర్, మహేందర్, శివ ఉన్నారు.

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.. నూతనకల్:** విద్యార్థులు డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ మహేంద్రనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొత్త వ్యక్తులు చేసే ఫోన్లకు స్పందించవద్దని, బ్యాంకు వివరాలు, ఓటీపీలు అపరిచితులకు చెప్పవద్దని అన్నారు. పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు ఉన్నత ఆశయంతో కష్టపడి చదవాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాములునాయక్, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలి.. హుజూర్‌నగర్:** ప్రజలతో పోలీసులు సత్సంబంధాలు కలిగి ఉండాలని సీఐ చరమందరాజు అన్నారు. నూతనంగా శిక్షణకు పూర్తి చేసుకుని విధుల్లోకి చేరిన 31 మంది కానిస్టేబుళ్లకు మంగళవారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఏఎస్ఐలు, నూతన కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

**అంకితభావంతో పనిచేయాలి.. నాగారం:** విధుల్లో అంకితభావంతో పనిచేయాలని నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. అర్వపల్లి, తిరుమలగిరి, నాగారం పోలీస్‌స్టేషన్లలో నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్ల సమావేశాన్ని మంగళవారం నాగారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

**సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలి..తుంగతుర్తి:** లక్ష్యంతో పని చేసి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సీఐ శ్రీనునాయక్ అన్నారు. శిక్షణ పూర్తి చేసుకుని నూతనంగా విధుల్లో చేరిన 16మంది పురుష కాని స్టేబుళ్లు, ఆరుగురు మహిళా కానిస్టేబుళ్లకు మంగళవారం తుంగతుర్తిలో రిపోర్ట్ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు క్రాంతికుమార్, మహేంద్రనాథ్, వీరయ్య పాల్గొన్నారు.

**విధులను బాధ్యతగా నిర్వహించాలి.. అర్వపల్లి:** పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండి మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్ఐ బాలకృష్ణ అన్నారు. మంగళవారం అర్వపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా విధుల్లో చేరిన ఆరుగురు కానిస్టేబుల్స్‌తో పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు రాంకోటి, రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

**విధుల్లో చేరిన కొత్త కానిస్టేబుళ్లు.. నూతనకల్:** శిక్షణ పూర్తి చేసుకున్న నూతన కానిస్టేబుళ్లు విధుల్లో చేరినట్లు ఎస్ఐ మహేంద్రనాథ్ తెలిపారు. మండలానికి మొత్తం ఎనిమిది మంది కొత్త కానిస్టేబుళ్లు రాగా, వారిలో ఆరుగురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారన్నారు. నూతనంగా చేరిన వారు విధులను సక్రమంగా నిర్వహించి పోలీస్ శాఖకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.